మహాన్యాస పూర్వక ఏకాదశ



శ్రీరస్తు   శుభమస్తు

రుద్రాభిషేకమ్ - విధి

మహాన్యాసము (పూర్వాంగం) - గణపతి పూజ

అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్,
41-1/8-13A., గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

నివేదనలు: ॥పళ్ళు॥ అరటిపండు – కదలీఫలం, ఆపిల్ – కాశ్మీరఫలం, ఉసిరికాయ – అమలక, కిస్మిస్ – శుష్కద్రాక్ష, కొబ్బరికాయ పూర్తిగా – నారికేళం, కొబ్బరికాయ చిప్పలు – నారికేళ ఖండద్వయం, ఖర్జూరం – ఖర్జూర, జామపండు – బీజాపూరం, దబ్బపండు – మాదీఫలం, దానిమ్మపండు – దాడిమీఫలం, ద్రాక్షపళ్ళు – ద్రాక్షఫలం, నారింజ – నారంగ, నిమ్మపండు – జంభీరఫలం, నేరేడుపండు – జంబూఫలం, మామిడి పండు – చూతఫలం, మారేడుపండు – శ్రీఫలం, రేగు పండు – బదరీ ఫలం, వెలగపండు – కపిత్థఫలం, సీతాఫలం – సీతాఫలం ॥విశేష నివేదనలు॥ అటుకులు – పృథక్, అటుకుల పాయసం – పృథకాపాయస, అన్నము (నెయ్యితో) – స్నిగ్ధోదనం, అన్నం (నెయ్యి, కూర, పప్పు, పులుసు, పెరుగు) – మహానైవేద్యం,

ఉగాది పచ్చడి – నింబవ్యంజనం, కట్టుపొంగలి(మిరియాల పొంగలి) – మరీచ్యన్నం, కిచిడీ – శాకమిశ్రితాన్నం, గోధుమనూక ప్రసాదం – సపాదభక్ష్యం, చక్కెరపొంగలి – శర్కరాన్నం, చలిమిడి – గుడమిశ్రిత తండులపిష్టం, నిమ్మకాయ పులిహోర – జంభీరఫలాన్నం, నువ్వులపొడి అన్నం – తిలాన్నం, పరమాన్నం (పాలాన్నం) – క్షీరాన్నం, పానకం – గుడోదకం, మధురపానీయం, పాయసం – పాయసం, పిండివంటలు – భక్ష్యం, పులగం – కుశలాన్నం, పులిహోర – చిత్రాన్నం, పెరుగన్నం – దధ్యోదనం, పేలాలు – లాజ, బెల్లపు పరమాన్నం – గుడాన్నం, వడపప్పు – గుడమిశ్రిత ముద్గసూపమ్, వడలు – మాసపూపం, శెనగలు(శుండలు) – చణకం, హల్వా – కేసరి,

॥వివిధ పదార్థాలు॥ – అప్పాలు – గుడపూపం, చెరుకుముక్క – ఇక్షుఖండం, చక్కెర – శర్కర, తేనె – మధు, పాలు – క్షీరం, పెరుగు – దధి, బెల్లం – గుడం, వెన్న – నవనీతం.

మహాన్యాసమ్

మహాన్యాసము అంటే భక్తుడు శ్రీ రుద్ర జప, హోమ, అర్చన, అభిషేకాదులు చేయుటకు అధికారి అవ్వటానికి, వాటికి ముందు మహా మహిమలు కలిగిన రుద్రుని తన (ఆత్మ) యందు విశిష్టముగా నిలుపుకొనుట, **రౌద్రీకరణము.**

ఇది చాలా మహిమ కలది. దీన్ని అనుష్ఠించుటలో భక్తుడు పంచాంగ న్యాసములందు వివిధ మంత్రములు పఠించుచు, తన సర్వాంగములను తాకుచుండుట చేత, రుద్రుని తన దేహాత్మలందు భావించి తనలో ప్రవేశపెట్టుటచే, తాను రుద్రుడే అయి, రుద్రార్చనకు అధికారి అగును.

"నారుద్రో రుద్రమర్చయేత్" - అనగా రుద్రుడు కాని వాడు రుద్రాభిషేకమునకు అర్హుడు కాడు. ఇది ప్రమాణ వచనము. అందుకనే, కల్ప సూత్రకారులగు బోధాయనులు మహాన్యాసము అనే రౌద్రీకరణ విధానాన్ని, మనకు ఇచ్చారు. అప్పటినుంచి ఈ మహాన్యాసము శ్రీ రుద్రాభిషేకమునకు పూర్వాంగముగా ఏర్పడి మన దేశములో ప్రసిద్ధమై, ప్రచారములో ఉంది.

రుద్ర మహాన్యాసము ఐదు అంగ న్యాసములు కలిగినది.

01. **ప్రథమాంగన్యాసము** – శిఖాది అస్త్రాంతము ముప్ఫై ఒకటి అంగన్యాసములు కలది.
02. **ద్వితీయాంగన్యాసము** – మూర్ధ్నాది పాదాంతము దశాంగన్యాసము కలది.
03. **తృతీయాంగన్యాసము** – పాదాది మూర్ధ్నాంతము పంచాంగన్యాసము కలది.
04. **చతుర్థాంగన్యాసము** – గుహ్యాది మస్తకాంతము పంచాంగన్యాసము కలది.
05. **పంచమాంగన్యాసము** – హృదయాది అస్త్రాంతము పంచాంగన్యాసము కలది.

ఇవి అయిదు కలవారు పంచాంగ రుద్రులు.

01. **ప్రథమాంగన్యాసము:** భక్తుడు సంకల్పము చేసిన మీదట పూర్వాంగ రుద్ర, దక్షిణాంగ రుద్ర, పశ్చిమాంగ రుద్ర, ఉత్తరాంగ రుద్ర, ఊర్ధ్వాంగ రుద్రులకు స్తుతి పూర్వక నమస్కారములు చేయవలెను. అటు తరువాత, పూర్వాంగముఖ రుద్ర, దక్షిణాంగముఖ రుద్ర, పశ్చిమాంగముఖ రుద్ర, ఉత్తరాంగముఖ రుద్ర, ఊర్ధ్వాంగముఖ రుద్రులకు స్తోత్రపూర్వక నమస్కారములు చేయవలెను. తర్వాత, "యాతే రుద్ర శివాతమా" మొదలగు మంత్రములను పఠించుచు తన శిఖాదులను తాకవలెను.

02. **ద్వితీయాంగన్యాసము:** ఓం నమో భగవతే రుద్రాయ అని పలికి నమస్కరించి, ఓం మూర్ధ్నే నమః, నం నాసికాయై నమః, మోం లలాటాయ నమః, భం ముఖాయ నమః, గం కంఠాయ నమః, యం పాదాభ్యాం నమః; అనే మంత్రాలు చదువుతూ ఆయా అంగాల యందు నమస్కార పూర్వకంగా న్యాసము (రుద్రుని నిలుపుట) చేయవలెను.

03. **తృతీయాంగన్యాసము:** సద్యోజాతాది మంత్రములు చదువుతూ పాదాది అంగములను న్యాసము చేయవలెను. హంస గాయత్రీ మంత్రము పఠించి "హంస హంస" అని పలికి శిరస్సును స్పృశించవలెను. హంస అనగా శివుడు. ఇలా న్యాసము చేయుట వలన భక్తుడు ఆ సదాశివుడే తానగును.

తర్వాత, అంజలి ఘటించి "త్రాతార మింద్ర..." మొదలగు మంత్రములు పఠించుచు ఆయా దిక్కుల ఆధిదేవతలగు ఇంద్రాదులకు నమస్కారములు చేయవలెను. దీనినే – "సంపుటం" – అంటారు.

తర్వాత దశాంగ రౌద్రీకరణం – భక్తుడు అంజలి ఘటించి, పైన సంపుటంలో చెప్పిన మంత్రములు పఠించుచు, వరుసగా తూర్పు నుండి మొదలు పెట్టి అధో దిక్కు వరకు, ఆయా దేహ స్థానాన్ని తాకి లలాటము నుండి పాదముల వరకు), ఆయా దేవతలకు నమస్కరించుచు (ఇంద్రుని మొదలు, పృథివి చివర) రుద్రుని తన దేహము యందు న్యాసము చేయవలెను. ఇందులో ప్రతి మంత్రమునకు ముందు "ఓం నమశ్శంభవేచ... శ్శివ తరాయచ" అని చెప్పవలెను.

తర్వాత షోడశాంగ రౌద్రీకరణము – "ఓం అం విభూరసి ప్రవాహణో ... అనే మంత్రముతో మొదలు పెట్టి ఓం అః ఆహిరసి బుధ్నియో" అను మంత్రముల వరకు (అకారాది వర్ణమాల), అన్ని మంత్రములు ప్రతి దాని చివర "రౌద్రేణానీకేన పాహిమాగ్నే పిపృహి మా మా మాహిగ్ం సీః" అనే మంత్ర భాగమును జోడించి చదువుతూ, తన శిఖ నుండి పాదముల వరకు పదహారు అంగములను తాకుచు, తన దేహమును రుద్రుని గా భావించవలెను. కొంతమంది దీనికి కూడా ప్రతి మంత్రము ముందు "ఓం నమశ్శంభవేచ... శ్శివ తరాయచ" అని సంపుటీకరణ చేస్తారు.

దీనివలన తన చర్మము, ఎముకలయందు సర్వ పాపములనుండి విముక్తి పొందును. సర్వ భూతములచే అపరాజితుడగును. ఉపఘాతములన్ని తొలగి రక్షణ పొందును.

04. **చతుర్థాంగన్యాసము:** "మనోజ్యోతి..." మొదలగు మంత్రములు చదువుతూ, గుహ్యాది శిరస్సంతం అంగములను తాకుతూ, ఆ అంగములను అభిమంత్రణము చేయవలెను. గుహ్యము, పాదములు తాకినప్పుడు అప స్పృశ్యము చేయవలెను. (రెండు చేతులను నీటితో శుద్ధి) – ఈ ప్రక్రియ మొత్తాన్ని ఆత్మ రక్షా అంటారు. దీనితో పాటు "బ్రహ్మాత్మ స్వదసృజత" మొదలగు మంత్రములు చదివి "ఆత్మనే నమః" అని నమస్కారము చేయవలెను. ఇలా చేయటం వలన తన ఆత్మ యందు ఆ పరమాత్మ ఉండునట్లు చేయుట అగును.

05. **పంచమాంగన్యాసము:** ఇందులో శివ సంకల్ప సూక్తం ప్రధాన మైనది. "యే వేదం భూతం భువనం భవిష్యతి..." మొదలుకొని ముప్పై తొమ్మిది మంత్రములున్న శివ సంకల్ప సూక్తాన్ని పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ శివసంకల్పగ్ం హృదయాయ నమః" అని చెప్పి తన హృదయమున న్యాసము చేయవలెను. దీని వలన మోక్షము కలుగును.

తరువాత పురుష సూక్తము పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ పురుష సూక్తగ్ం శిరసే స్వాహా" అని శిరసున న్యాసము చేయవలెను. దీనివలన జ్ఞాన మోక్ష ప్రాప్తి.

తరువాత ఉత్తర నారాయణమును "అద్భ్య స్సంభూతః" మొదలు "సర్వమ్మనిషాణ" వరకు పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ ఉత్తర నారాయణగ్ం శిఖాయై వషట్" అని శిఖ యందు న్యాసము చేయవలెను.

తరువాత అప్రతిరథకవచమును పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ అశుశ్శిశానోప్రతిరథం కవచాయ హుం" అని చెప్పి కవచముగా న్యాసం చేయవలెను. దీని వలన శత్రు బాధా నివారణం, విజయ ప్రాప్తి.

తరువాత, "ప్రతి పూరుష మేకకపాలా న్నిర్వపతి..." అనే అనువాకమును, "జాతా ఏవ ప్రజా రుద్రా న్నిరవదయతే..." అను అనువాకును పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ ప్రతి పూరుషం ప్రతి పూరుషం విభ్రా డితి నేత్రత్రయాయ వౌషట్" అని చెప్పి మూడు నేత్రములను తాకవలెను.

తరువాత, "త్వ మగ్నే రుద్ర..." అనే అనువాకమును, "దేవా దేవేషు శ్రయద్వం..." అను అనువాకమును పఠించి "ఓం నమో భగవతే రుద్రాయ అస్త్రాయ ఫట్" అను న్యాసము చేయవలెను. తరువాత "భూర్భువస్సువ ఇతి దిగ్బంధః" అని దిగ్బంధమును చూపించవలెను.

తరువాత, అష్టాంగ ప్రణామములు చేయవలెను. (ప్రతి అంగమునకు ఒక మంత్రము ఉంది. దాన్ని పఠించి, ఎనిమిది అవయవములు భూమిపై తాకునట్లు, వాటిని తాను కూడా తాకుచు ఒక్కొక్క అవయవమునకు ఒక్కొక్క సాష్టాంగ ప్రణామము చేయవలెను. (రొమ్ము, శిరస్సు, కన్నులు, మనస్సు, వాక్కు, పాదములు, చేతులు, చెవులు – ఇవి అష్టాంగములు)

వీటి తరువాత, తన్ను రుద్ర రూపునిగా ధ్యానించ వలెను.

శుద్ధ స్ఫటిక సంకాశం త్రినేత్రం పంచవక్త్రకం దశభుజగ్ం సర్వాభరణ భూషితం నీలగ్రీవగ్ం శశాంకచిహ్నం నాగయజ్ఞోపవీతినం నాగాభరణభూషితం వ్యాఘ్రచర్మోత్త రీయకం కమండలం వక్షసూత్రధర మభయవరదకరగ్ం శూలహస్తం జ్వలంతం కపిలజటినగ్ం శిఖా ముద్ద్యోతధారిణం వృషస్కంధసమారూఢ ముమాదేహార్ధధారిణం అమృతేనాప్లుతం హృష్టం దివ్యభోగసమన్వితం దిగ్దేవతా సమాయుక్తం సురాసుర నమస్కృతం నిత్యంచ శాశ్వతం శుద్ధం ధ్రువమక్షర మవ్యయం సర్వ్యవ్యాపిన మీశానం రుద్రం వై విశ్వరూపిణం ధ్యాయేత్॥

దీని తర్వాత, రుద్ర స్నానార్చనాభిషేక విధిని ప్రారంభించ వలెను.

లింగమును ప్రతిష్ఠించి, “ప్రజననే బ్రహ్మాంతిష్ఠంతు” మొదలు “సర్వేష్వంగేషు సర్వాః దేవతాః యథాస్థానాని తిష్ఠంతు మాం రక్షంతు” అని చెప్పవలెను.

(ఇప్పుడు అన్ని అంగములలో ఆయా దేవతలు యథా స్థానములందు ఉండునట్లు ప్రార్థించవలెను)

(తరువాత, “అగ్ని ర్మే వాచిశ్రితః వాగ్హృదయే హృదయం మయి” మొదలు “అంతస్తిష్ఠ త్వమృతస్య గోపాః” వరకు పఠించి లింగము, అంగములను స్పృశించ వలెను. గంధము, అక్షతలు, బిల్వ పత్రములు, పుష్పాలు, ధూప దీప నైవేద్య తాంబూలములతో లింగమును అర్చించి ఆత్మను ప్రత్యారాధించ వలెను.)

(అభిషేక ప్రారంభములో చమకములోని “శంచమే” అనువాకమును, నమక చమకముల లోని మొదటి అనువాకములను పఠించి, “ప్రాణానాం గ్రంథిరసి” అనే నాలుగు అనువాకములు, దశ శాంతి మంత్రములు, ప్రశ్నాంతమము జపించి శతానువాకములను, పంచకారకములను పఠించి అభిషేకము చేయవలెను. ఇట్లు ఏకాదశ వారములు చేసినచో అది ఏకాదశ రుద్రాభిషేకమగును).

– – – = = = – – –

మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకమ్

(ముందుగా పూర్వాంగం, పసుపు గణపతి పూజ చేయవలెను)

హరిః ఓం -

దేవీం వా చ మజనయంత దేవాస్తాం విశ్వరూపాః

పశవో వదంతి।

సానో మంద్రేష మూర్జం దుహానా ధేనుర్వాగస్మా నుపసుష్టుతైతు॥

హరిః ఓమ్ శ్రీ మహాగణాధిపతయే నమః

(అని చెపుతూ నమస్కారము చేయవలెను)

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుం ర్గురుర్దేవో మహేశ్వరాః।
గురుస్సాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥
సదాశివ సమారంభాం వ్యాస శంకర మధ్యమాం।
అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరం పరాం॥
శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥
అగజానన పద్మార్కం గజానన మహర్నిశమ్।
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే॥

విఘ్నేశ్వర గాయత్రీ

గణేశ్వరాయ విద్మహే గౌరీ పుత్రాయ ధీమహి

తన్నో విఘ్నః ప్రచోదయాత్

మార్జనమ్:

(ఈ క్రింది మంత్రమును చెప్పుచూ మూడుసార్లు జలమును శిరముపై, తన చుట్టూ చల్లుకొనవలెను)

ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోఽపి వా।
యః స్మరేత్ పుండరీకాక్షం, స బాహ్యాభ్యంతరః శుచిః॥
ఓం పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమః।

దీపారాధన:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దీపమును వెలిగించవలెను. ఆ తరువాత దీపపు కుందు (సెమ్మె) నకు కుంకుమ, గంధము పెట్టి కుందువద్ద అక్షతలు వేసి నమస్కరించవలెను)

అదౌ దీపారాధనం కృత్వా॥

ఓం అగ్నినాగ్ని స్సమిధ్యతేతి దీపవర్తీరన్యవర్తినా ప్రజ్వాల్య॥
ఓమ్ అగ్నినాగ్ని స్సమిధ్యతే కవిర్గృహ
పతిర్యువా హవ్యవాడ్జుహ్వాస్యః
(అని దీపమును వెలిగించవలెను)

ఋక్: ఉద్దీప్య స్వజాత వేదోపఘ్నం, నిర్‌రుతిం మమ
పశూగ్ంశ్చ మహ్య మావహ జీవనం చ దిశో దిశ
భోదీప దేవి రూపస్త్వం కర్మ సాక్షిహ్యవిఘ్నకృత్।
యావత్ పూజాం కరిష్యామి తావత్త్వం సుస్థిరో భవ...॥
జ్యోతిషాంపతయే తుభ్యం నమో రామాయ వేధసే।
గృహాణ దీపకం చైవ త్రైలోక్య తిమిరాపహ॥
భో దీప! బ్రహ్మరూపేణ సర్వేషాం హృది సంస్థితః।
అతస్త్వాం స్థాపయామ్యద్య మదజ్ఞాన మపాకురు॥

దీపారాధన ముహూర్తః సుముహూర్తోఽస్తు
దీపదేవ్యైనమః।

(అని దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా భావించి నమస్కరింపవలెను)

01. యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా।
తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయ మంగళమ్॥

02. తదేవలగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే
తేంఽఘ్రియుగం స్మరామి॥

03. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువానీతిర్మతిర్మమ॥

04. అనన్యాశ్చింత యన్తోమాం యోజనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥

05. స్మృతే సకల కళ్యాణ భాజనం యత్ర జాయతే।
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్॥

06. సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమంగళమ్।
యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః॥

07. లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః।
యేషాం ఇందీవరశ్యామో హృదయస్థో జనార్దనః॥

08. ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥

09. మనోజవం మారుత తుల్యవేగం
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్।
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

10. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుఽతే॥

11. దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవ స్సనాతనః
త్యజే దజ్ఞాన నిర్మాల్యం సోఽహం భావేన పూజయేత్॥

12. నారాయణం నమస్కృత్యం నరం చైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్॥

13. వసుదేవ సుతం దేవం కంసచాణూర మర్ధనమ్
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్॥

14. శ్రుతి స్మృతి పురాణానా మాలయం కరుణాలయమ్
నమామి భగవత్పాద శంకరం లోకశంకరమ్॥

15. అభీప్సితార్థ సిద్ధ్యర్థం పూజితో యస్సురైరపి।
సర్వవిఘ్న హరస్తస్మై శ్రీగణాధిపతయే నమః॥

(ఈ క్రింది మంత్రములను చెపుతూ కుడి చేతితో అక్షతలు దేవునిపై/దేవిపై చల్లవలెను)

ఓం శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః,
ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః,
ఓం శ్రీ వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః,
ఓం శ్రీ శచీ పురందరాభ్యాం నమః,
ఓం శ్రీ అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః,
ఓం శ్రీ సీతారామాభ్యాం నమః,
ఓం శ్రీ దుర్గా మల్లేశ్వర దేవతాభ్యాం నమః,
ఓం శ్రీ రాధాకృష్ణాభ్యాం నమః, ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః, ఓం శ్రీ ఆదిత్యాది నవగ్రహదేవతాభ్యో నమః, ఓం శ్రీ గ్రామదేవతాభ్యో నమః, ఓం శ్రీ క్షేత్రాధిష్ఠాన దేవతాభ్యో నమః, ఓం శ్రీ కులదేవతాభ్యో నమః, ఓం శ్రీ మాతాపితృభ్యో నమః, ఓం శ్రీ సమస్త సద్గురుదేవతాభ్యో నమః, ఓం శ్రీ గురుభ్యో నమః,(ఓం సమస్త సద్గురు శ్రీ సాయినాథ పరబ్రహ్మణే నమః)
ఓం శ్రీ సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో మహాజనేభ్యో నమః॥

శ్లో॥ సప్తాశ్వ రథమారూఢం ప్రచండం కశ్యపాత్మజం
శ్వేత పద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహం॥

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయబుధాయచ
గురుశుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః

అయం ముహూర్తః స్సుముహూర్తోఽ అస్తు॥

సుముహూర్తకాలే సూర్యాదీనాం నవానాం

గ్రహాణా మానుకూల్య ఫలసిద్ధిరస్తు॥

ఆచమనము:

(ఒక పంచపాత్ర (గ్లాసు) లో మంచి నీటిని తీసుకుని ఉద్ధరిణి (చెంచా)తో కుడిచేతిలో పోసుకుని ఈ క్రింది మొదటి 3 మంత్రములను చెపుతూ ఆ నీటిని త్రాగవలెను)

ఓం కేశవాయ స్వాహా (అని ఆచమించవలెను)

ఓం నారాయణాయ స్వాహా ”

ఓం మాధవాయ స్వాహా ”

ఓం గోవిందాయ నమః (అరచేతులు రెంటిని కడుగు కొనవలెను)

ఓం విష్ణవే నమః ”

ఓం మధుసూదనాయ నమః (అని బొటనవ్రేలితో పై పెదవిని, తర్వాత

ఓం త్రివిక్రమాయ నమః క్రింది పెదవిని తుడుచుకొనవలెను)

ఓం వామనాయ నమః (అని శిరమున రెండు మార్లు నీళ్ళు చల్లుకొనవలెను)

ఓం శ్రీధరాయ నమః ”

ఓం హృషీకేశాయ నమః (అని ఎడమచేతిపై నీరు చల్లుకొనవలెను)

ఓం పద్మనాభాయ నమః ”

ఓం దామోదరాయ నమః (అని శిరస్సుపై నీళ్ళు చల్లుకొనవలెను)

ఓం సంకర్షణాయ నమః (అని చేతివ్రేళ్ళను గిన్నెవలె చేసి వ్రేళ్ళ మూలములతో గడ్డమును స్పృశించవలెను)

ఓం వాసుదేవాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో
ఓం ప్రద్యుమ్నాయ నమః నేత్రములను తాకవలెను)
ఓం అనిరుద్ధాయ నమః (అని బొటన,చూపుడు వ్రేళ్ళతో
ఓం పురుషోత్తమాయ నమః ముక్కు రంధ్రములను తాకవలెను)
ఓం అధోక్షజాయ నమః (అని బొటన, చిటికిన వ్రేళ్లతో
ఓం నారసింహాయ నమః చెవులను తాకవలెను)
ఓం అచ్యుతాయ నమః (అని బొటన, మధ్య వ్రేళ్లతో నాభిని తాకవలెను)
ఓం జనార్దనాయ నమః (అని వ్రేళ్ళకొనలతో వక్షఃస్థలమును తాకవలెను)
ఓం ఉపేంద్రాయ నమః (అని వ్రేళ్ళకొనలతో శిరమును తాకవలెను)
ఓం హరయే నమః (అని ముకుళిత హస్తముతో కుడి, ఎడమ
ఓం శ్రీకృష్ణాయ నమః బాహుమూలము (భుజము) లను తాకవలెను)
ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

(ఈ విధముగా ఆచమనము చేసిన యెడల శ్రీమన్నారాయణునితో సమానుడగును)

(ఈ క్రింది మంత్రమును పఠించి ఆసనము క్రింద భూమిని స్పృశించి చక్కగా కూర్చొనవలెను)

ఆసన మన్త్రస్య: ఓం పృథివ్యాః మేరుపృష్ఠ ఋషిః–
కూర్మోదేవతా– సుతలం ఛందః ఆసనే వినియోగః –
ఓం కూర్మాసనాయ నమః – ఓం అనన్తాసనాయ నమః.

---

*(వేదమంత్రముల వినియోగమునకు ముందు, ఆయా మంత్రములకు సంబంధించిన ఋషి, ఛందస్సు, దేవతల స్మరణము నిర్దిష్టముగా చేయవలయును. అది శాస్త్రీయము. ఋషిఋణ విమోచనము అను మాట గమనార్హము. వినియోగమునందు జలమును విడువ వలసిన పనిలేదు.)

భూతోచ్చాటనమ్:

(అక్షితలు తీసికొని వాసనజూచి ఎడమచేతి ప్రక్కగా వెనుకకు వేయవలెను)

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః య ఏతే భూమిభారకాః।
ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

శ్లో॥ పృథ్వి త్వయా ధృతా లోకా దేవి! త్వం విష్ణునా ధృతా।
త్వం చ ధారయ మాం దేవి! పవిత్రం కురు చాసనమ్॥

ప్రాణాయామం:

ఓం ప్రణవస్యపరబ్రహ్మఋషిః పరమాత్మా దేవతా
దేవీ గాయత్రీ ఛందః। ప్రాణాయామే వినియోగః*॥

(ఈ క్రింది మంత్రమును మనస్సులో చెపుతూ కుడిచేతి 5 వేళ్ళతోటి గృహస్థులు, బొటనవేలు, ఉంగరపువేలు, చిటికెన వేలుతోటి బ్రహ్మచారులు ఎడమ ముక్కు మూసి, కుడిముక్కుతో గాలి తగినంతగా పీల్చి నెమ్మదిగా ఈ క్రింది మంత్రం చదివి అది ఎడమ ముక్కు ద్వారా నెమ్మదిగా విడవాలి)

"ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం,

---

[1] **ప్రాణాయామ విధి**

మనస్సును నిర్మలముగా నుంచికొని, గాయత్రీ దేవియందు మనస్సును నిలిపియుంచవలెను. ముందుగా వెన్ను, కంఠము, శిరస్సు మూడింటిని నిటారుగా ఏకదండము వలె నిలిపి కూర్చుండవలెను. కుడిచేతి అంగుష్ఠము (బొటనవ్రేలి) తో కుడిముక్కును మూసి, ఎడమ ముక్కుద్వారా నెమ్మదిగా గాలి పీల్చుచూ ప్రాణాయామ మంత్రమును ధ్యానపూర్వకముగా మనస్సుతో చదువుతూ "పూరకము" చేయవలెను. తర్వాత అనామిక, కనిష్ఠిక వ్రేళ్ళతో ఎడమ ముక్కు రంధ్రమును మూసి ఉంచవలెను. ఇప్పుడు మానసికముగా ప్రాణాయామ మంత్రమును పఠించవలెను. రెండు ముక్కు రంధ్రములు మూయబడి శ్వాసను నిలిపి ఉంచుటను "కుంభకము" అందురు. అనంతరము కుడి ముక్కును మూసి ఉంచిన బొటనవ్రేలును తొలగించి, నెమ్మది-నెమ్మదిగా శ్వాసను వదలిపెట్టవలెను. శ్వాసను వదలిపెట్టు క్రియను "రేచకము" అని అందురు. పూరకము, కుంభకము, రేచకము అను మూడు కర్మలను ఒకసారి చేయుటను ఒక ప్రాణాయామమని అందురు.

భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః, ప్రచోదయాత్, ఓమ్ ఆపో జ్యోతీ రసోఽమృతం, బ్రహ్మభూర్భువస్సువరోమ్"

దేశకాలౌ సంకీర్త్య ॥ (సంకల్పమ్)

శ్రీ గోవిన్ద! గోవిన్ద! గోవిన్ద! మమ (యజమానస్య) ఉపాత్త, సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర పీత్యర్థం శుభాభ్యుదయార్థం చ శుభే శోభనే మంగళే ముహూర్తే శ్రీ శివశివశంభోరాజ్ఞయా ప్రవర్తమానస్య / శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశన్మహాయుగే, కలియుగే, ప్రథమ పాదే, అత్ర పృథివ్యాం, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (తాము ఉన్న ప్రదేశము "శ్రీశైలమునకు" ఏ దిక్కున ఉన్నదో - (ఈశాన్య ప్రదేశే (కోస్తా జిల్లాలవారు) వాయువ్య ప్రదేశే (హైదరాబాదు ప్రాంతం వారు) ఆగ్నేయ దిగ్భాగే (మదరాసు

ఋతువులు	వారములు
చైత్రము, వైశాఖము - వసంత ఋతౌ	ఆదివారము - భాను(రవి) వాసరే
జ్యేష్టము, ఆషాడము - గ్రీష్మ ఋతౌ	సోమవారము - ఇందు వాసరే
శ్రావణము, భాద్రపదము - వర్ష ఋతౌ	మంగళవారము - భౌమ(కుజ) వాసరే
ఆశ్వయుజము, కార్తీకము - శరదృతౌ	బుధవారము - సౌమ్య వాసరే
మార్గశిరము, పుష్యము - హేమంత ఋతౌ	గురువారము - బృహస్పతి(గురు) వాసరే
మాఘము, పాల్గుణము - శిశిర ఋతౌ	శుక్రవారము - భృగు వాసరే
	శనివారము - స్థిర(మంద) వాసరే

తిథులు: పాడ్యమి -ప్రతిపత్తిథౌ; విదయ-ద్వితీయాయాం; తదియ-తృతీయాయాం; చవితి-చతుర్థ్యాం; పంచమి-పంచమ్యాం; షష్ఠి-షష్ఠ్యాం; సప్తమి-సప్తమ్యాం; అష్టమి-అష్టమ్యాం; నవమి-నవమ్యాం; దశమి- దశమ్యాం ఏకాదశి-ఏకాదశమ్యాం; ద్వాదశి-ద్వాదశమ్యాం; త్రయోదశి-త్రయోదశమ్యాం; చతుర్దశి-చతుర్దశమ్యాం; పౌర్ణమి - పూర్ణిమాయాం; అమావాస్య - అమావస్యాయాం॥

ప్రాంతంవారు) కృష్ణా గోదావరీ ర్మధ్యదేశే (ఏ ఏ నదుల మధ్యన ఉన్నదో అవి మార్చుకొని చెప్పవలెను) శ్రీ మహాలక్ష్మీ నివాస స్వగృహే, / శోభన గృహే సమస్త దేవతా బ్రాహ్మణ ఆచార్య హరి హర గురు చరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్ర మానేన (జరుగుచున్న సంవత్సరం, ఆయనము, ఋతువు, నెల, పక్షము, తిథి, వారము చెప్పవలెను) ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే స్వస్తి శ్రీ......... నామ సంవత్సరే, ఉత్తరాయణే / దక్షిణాయనే ....ఋతౌ, ...మాసే శుక్ల పక్షే / కృష్ణ పక్షే .... (తిథౌ) .... వాసరే శుభవాసరే శుభ నక్షత్రే శుభయోగే, శుభకరణే ఏవం గ్రహ గుణ విశేషణ విశిష్టాయాం ఆస్యాం శుభతిథౌ, శ్రీమాన్........... గోత్రః .... శర్మాభిధేయోహం ధర్మపత్నీ సమేతః శ్రీమతః .... గోత్రస్య .... శర్మాబిధేయస్య ధర్మపత్నీ సమేతస్య ఓం ఓం ఓం మమ (యజమానస్య) ఉపాత్త సమస్త దురితక్షయద్వారా అస్మాకం సహ కుటుంబస్య, శ్రుతి స్మృతి పురాణోక్త ఫల ప్రాప్త్యర్థం, దైవ ప్రీత్యర్థం, క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధ్యర్థం, ధర్మ అర్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, ధన కనక వస్తు వాహన సమృద్ధ్యర్థం, సకల విద్యా ప్రాప్త్యర్థం – పుత్ర పౌత్రాభివృద్ధ్యర్థం – ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం – మనోవాంఛాఫల సిద్ధ్యర్థం –

సమస్త దురితోపశాంత్యర్థం - సమస్త మంగళావాప్త్యర్థం - సర్వాభీష్ట సిద్ధ్యర్థం సమస్త పాపక్షయద్వారా ఆత్మసంస్కారార్థం, గాఢబద్ధ కర్మ పాశనివృత్యర్థం మమ (యజమానస్య) సమస్తారిష్ట నిరసన పూర్వకం, ఆధి దైవిక, ఆధి భౌతిక, ఆధ్యాత్మిక త్రివిధ తాప పాపోప శమనార్థం, సకల కామనా సిద్ధ్యర్థం- ఇహ జన్మని జన్మజన్మాంతరేషుచ మనో వాక్కాయ కర్మభిః, జ్ఞానతః అజ్ఞానతః మయా (యజమాన) కృత సర్వపాపక్షయార్థం మమ (యజ మానస్య) శ్రీ భవానీ శంకరస్వామి ముద్దిశ్య, శ్రీ భవానీ శంకర స్వామి ప్రీత్యర్థం - ఆవాహితేభ్య స్సర్వేభ్యో దేవేభ్యోనమః సంభవద్భిః ద్రవ్యైః సంభవద్భిః పదార్థైః సంభవద్భిః రుపచారైః సంభవతా నియమేన కల్పోక్త ప్రకారేణ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కరిష్యే. (కుడిచేతితో కొద్దిగా అక్షతలు తీసుకుని ఎడమ చేతితో చెంచాతో గ్లాసులోని నీటిని తీసుకుని కుడిచేతిలో పోసుకుంటూ అక్షతలు పళ్లెములో పడునట్లు నీరు వదలవలెను/ఉదకము తాకవలెను)

కలశపూజ: (పంచపాత్రకు మూడుచోట్ల చందనము, కుంకుమబొట్లు, పెట్టవలెను)

శ్లో॥ బ్రహ్మాండోదర తీర్థాని కరైః స్పృష్టాని తే రవే।
తేన సత్యేన మే దేవ తీర్థం దేహి దివాకర॥
క్రోం ఇత్యంకుశ ముద్రయా సూర్యమండలాత్ తీర్థా న్యాకృష్య॥
వం ఇతి సంయోజ్య॥

(అని అంకుశముద్ర చేత సూర్యమండలము నుండి తీర్థము (జలము) నాకర్షించినట్లు భావించి - కలశమునందలి జలమును అభిమంత్రణము చేయవలెను)

శ్లో॥ యస్య కేశేషు జీమూతో నద్యః సర్వాఽఽంగసంధిషు ।
కుక్షౌ సముద్రాశ్చత్వారః తస్మై తోయాత్మనే నమః ॥

ఓం ఇమం మే వరుణ శృధీ హవమద్యా చ మృడయ ।
త్వామవస్యురాచకే॥ కలశే వరుణ మావాహ్య। (ఆవాహనం ముద్రాం పదర్శ్య) ఓం వం వరుణాయ నమః పూజార్థే పుష్పాక్షతాన్ సమర్పయామి॥ (ధేను శంఖ గారుడ ముద్రాః ప్రదర్శ్య)

తతః కలశారాధనం కరిష్యే॥ కలశే గంధపుష్పాక్షతైః అభ్యర్చ్య।

(అని కలశమును పుష్పాక్షతలతో పూజించి పాత్రలో తమలపాకుగాని, తులసిదళముగాని, పుష్పముగాని ఉంచి చెంబుపై చేయి ఉంచి ఈ క్రింది శ్లోక, మంత్రములతో అభిమంత్రించ వలయును).

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః।
మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృ గణాః స్మృతాః॥
కుక్షౌ తు సాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా।
ఋగ్వేదోఽథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః॥
అంగైశ్చ సహితా సర్వే కలశాంబు సమాశ్రితాః।

అత్ర గాయత్రీ సావిత్రీ శాంతిః పుష్టికరీ తథా।
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయ కారికాః॥
కలశే దశకళాత్మనే వహ్ని మండల మావాహయామి।
మధ్యే ద్వాదశకళాత్మనే సూర్య మండల మావాహయామి।
ఆధారే షోడశకళాత్మనే చంద్ర మండల మావాహయామి॥

ఓం ఇమం మే గంగే యమునే సరస్వతి
శుతుద్రి స్తోమం సచతా పరుష్ణ్యా।
అసిక్నియా మరుద్ వృధేవితస్తయాఽర్జీకీయే
శృణుహ్యా సుషోమయా॥

ఓం ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే। ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే।
ఓం ఆపో వా ఇదగ్ంం సర్వం విశ్వా భూతా న్యాపః ప్రాణా వా ఆపః పశవః ఆపోఽన్న మాపోఽమృత మాపః సమ్రా డాపో విరాడాపః స్వ్వరా డాపశ్ఛందాగ్ంం ష్యాపో జ్యోతీగ్ంం ష్యాపో యజూగ్ంం ష్యాప స్సత్యమాపః సర్వా దేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్॥

శ్లో॥ గంగే చ యమునేచైవ గోదావరి! సరస్వతి!
నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు.
కావేరీ తుంగభద్రా చ కృష్ణవేణీ చ గౌతమీ
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితాః॥

(ప్రనవేన దశవారాన్ అభిమంత్ర్య। గాయత్రీం త్రివారం జపేత్) -
(అనగా ప్రణవము (ఓంకారము)తో పదిసార్లు అభిమంత్రించి గాయత్రిని ముమ్మారు జపింపవలయును)

ఓం, ఓం, ఓం, ఓం, ఓం, ఓం, ఓం, ఓం, ఓం, ఓం। (10)

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥ (ఏవం త్రిః (3)

శంఖ చక్ర యోని సురభి ముద్రాన్ ప్రదర్శ్య। అస్త్రయా దశదిగ్బంధః। కూర్మముద్రయా కలశోదకం ప్రచ్ఛాద్య॥
(అనగా – శంఖ, చక్ర, యోని, సురభి ముద్రలను ప్రదర్శించి "అస్త్రాయఫట్" అని దశదిగ్బంధనము గావించి, కూర్మముద్రచే కలశోదకమును కప్పి ఈ క్రింది మంత్రముతో అభిమంత్రించ వలెను).

శ్లో॥ అత్ర గాయత్రి! సావిత్రి! శాన్తి పుష్టికరీశ్వరి।
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయ కారకాః॥

శ్రీ భవానీ శంకరస్వామినే నమః, శ్రీ మహా గణాధిపతయే నమః – ఆయాంతు శ్రీ భవానీ శంకరస్వామి పూజార్థం, శ్రీ మహాగణపతి పూజార్థం దురితక్షయ కారకాః కలశోదకేనా పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య, దేవానాం / దేవీం సంప్రోక్ష్య, ఆత్మానం సంప్రోక్ష్య। (కలశములో తమలపాకు ముంచి ఆ నీటిని పూజా ద్రవ్యముల మీద, దేవుని/దేవి మీద చల్లి, తన శిరస్సు మీద చల్లుకోవాలి.)

(ఈ క్రింది మంత్రమును చెపుతూ పుష్పముతో కలశోదకమును ఘంటపై చల్లవలెను)
కలశోదకేన ఘంటాం ప్రక్షాళ్య।
(ఈ క్రింది మంత్రమును చెపుతూ ఘంటకు గంధము, అక్షతలు అద్దవలెను)
ఘంటాం గంధ పుష్ప అక్షతైః అభ్యర్చ్య॥
(ఈ క్రింది మంత్రమును చెపుతూ ఘంటను పూజించవలెను)
హే ఘంటే! సుస్వరే! రమ్యే! ఘంటా ధ్వని విభూషితే।
నాదయన్తం పరానందం ఘంటా దేవీం ప్రపూజయే॥

ఘంటానాదం: (ఈ క్రింది మంత్రమును చెపుతూ ఘంట వాయించవలెను)
ఋక్:అగమార్థం తు దేవానాం, గమనార్థం తు రక్షసామ్। కురు

(కుర్యాత్)ఘంటారవం తత్ర దేవతాऽऽ(ఆ)హ్వాన లాంఛనమ్

-ఇతి ఘంటానాదం కృత్వా।

(కుడిచేతితో అక్షతలు తీసుకొని ఈ క్రింది మంత్రమును చెప్పి అక్షతలు పైకి చల్లవలెను)

శ్లో॥ 01.అపసర్పంతు యేభూతా యే భూతా భూమి సంస్థితాః।
యే భూతా విఘ్న కర్తారః తే నశ్యంతు శివాజ్ఞయా ... ॥

02. అపక్రామంతు భూతా(ని)ద్యాః పిశాచా స్సర్వతో దిశమ్।
సర్వేషా మవిరోధేన పూజా కర్మ సమారభే .. ॥

- - - × × × - - -

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

- గణపతి పూజ -

అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం యథాశక్తి
గణపతి పూజాం కరిష్యే॥

(పసుపుతో చేసిన గణపతిని కుంకుమతో అలంకరించి తములపాకులో నుంచి పూజించవలెను).

తతః మూర్త్యావాహనం కరిష్యే॥

అస్మిన్ హరిద్రాబింబే శ్రీ మహాగణపతిం ఆవాహయామి, స్థాపయామి, పూజయామి॥ హరిద్రాభం చతుర్బాహుం హరిద్రా వదనం ప్రభుమ్। పాశాంకుశధరం దేవం మోదకం దంతమేవ చ। భక్తాఽభయ ప్రదాతారం వందే విఘ్నవినాశనమ్। ఓం హరిద్రా గణపతయే నమః॥

ప్రాణప్రతిష్ఠ:- ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహ నో ధేహి భోగమ్। జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మను మతే మృడ(ళ)యా నః స్వస్తి। అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే॥ మహాగణాధిపతిం సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్నీ పుత్ర పరివార సమేతం **ఆవాహయామి, స్థాపయామి, పూజయామి.** స్వామిన్ సర్వ జగన్నాథ యావత్పూజావసానకమ్। తావత్వం ప్రీతిభావేన బింబేఽస్మిన్ సన్నిధిం కురు॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః। స్థిరో భవ, వరదో భవ, సుముఖో భవ, సుప్రసన్నో భవ, మమ (యజమానస్య) అభిముఖో భవ, స్థిరాసనం కురు॥

ప్రసీదః! ప్రసీదః! ప్రసీదః!– **(ధ్యానం)** ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముప మశ్రవస్తవమ్। జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆ నః శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః **ధ్యాయామి, ధ్యానం సమర్పయామి** – **(ఆవాహనం)** అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర। అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ॥ ఓం శ్రీమహాగణాధి పతయే నమః **ఆవాహయామి** – **(ఆసనం)** మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్న విరాజితమ్। రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగుహ్యతామ్॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **ఆసనం సమర్పయామి** – **(అర్ఘ్యం)** గౌరీపుత్రనమస్తేస్తు శంకరం ప్రియ నందనం। గృహాణార్ఘ్యం మయాదత్తం గంధ పుష్పాక్షతైర్యుతం॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.** – **(పాద్యం)** గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక। భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన॥ ఓం శ్రీమహాగణాధి పతయే నమః **పాదయోః పాద్యం సమర్పయామి॥** – **(ఆచమనీయం)** అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత। గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయాప్రభో॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **ముఖే ఆచమనీయం సమర్పయామి.**

(మధుపర్కం) దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సుసంయుతమ్। మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోఽస్తుతే॥ ఓం శ్రీమహా

గణాధి పతయే నమః **మధుపర్కం సమర్పయామి.**

(పంచామృతస్నానం) పయోదధి ఘృతం చైవ శర్కరా మధు సంయుతమ్। పంచామృతేన స్నపనం ప్రీయతాం గణనాయక॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **పంచామృతస్నానం సమర్పయామి.** – **(ఔపచారిక స్నానం)** ఓం ఆపో హి ష్ఠా మయో భువః। తా న ఊర్జే దధాతన। మహేరణాయ చక్షసే। యో వః శివతమో రసః। తస్య భాజయతే హ నః। ఉశతీరివ మాతరః। తస్మా అరం గమామవః। యస్య క్షయాయ జిన్వథ। ఆపో జన యథా చ నః ॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః **ఔపచారిక స్నానం సమర్పయామి.** – స్నానానంతరం **శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥**

– **(వస్త్రయుగ్మం)** రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మంగళమ్। శుభప్రదం గృహాణత్వం లంబోదర హరాత్మజ॥ ఓం శ్రీమహాగణాధి పతయే నమః **వస్త్ర యుగ్మం సమర్పయామి**

– **(యజ్ఞోపవీతం)** యజ్ఞేశ యజ్ఞవిధ్వంస సర్వదేవ నమస్కృత।
యజ్ఞసూత్రం ప్రదాస్యామి శోభనం చోత్తరీయకమ్॥

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజావతే ర్యత్సహజం పురస్తాత్ ।ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥ ఓం శ్రీమహాగణాధి పతయే నమః **యజ్ఞోపవీతం సమర్పయామి** – **(ఉపవీతం)** రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనం

చోత్తరీయకం। గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానామిష్టదాయక॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః **ఉపవీతం సమర్పయామి.**

– (గంధం) చందనాఽగరు కర్పూర కస్తూరీ కుంకుమాఽన్వితమ్। విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః **దివ్యశ్రీ చందనం సమర్పయామి** – (అక్షతాన్) అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ స్తండులాన్ శుభాన్। గృహాణ పరమానందా దీశపుత్ర నమోఽస్తు తే॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి.**

(పుష్పాలు) సుగంధాని చ పుష్పాణి జాతికుందముఖాని చ। ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోఽస్తు తే॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **పుష్పైః పూజయామి.**

(అష్టోత్తరము చేసుకునే ఉద్దేశ్యం ఉంటే ఈ క్రింది మంత్రములను అథాంగపూజగా మార్చుకోవచ్చు)

ఓం సుముఖాయ నమః **(పాదౌ** పూజయామి**)**, ఓం ఏకదంతాయ నమః **(గుల్ఫౌ** పూజయామి**)**, ఓం కపిలాయ నమః **(జానునీ** పూజయామి**)**, ఓం గజకర్ణికాయ నమః (**జంఘే** పూజయామి), ఓం లంబోదరాయ నమః (**ఊరూ** పూజయామి), ఓం వికటాయ నమః (**కటిం** పూజయామి), ఓం విఘ్నరాజాయ నమః (**ఉదరం** పూజయామి), ఓం గణాధిపాయ

నమః (**నాభిం** పూజయామి), ఓం ధూమకేతవే నమః (**హృదయం** పూజయామి), ఓం గణాధ్యక్షాయ నమః (**కంఠం** పూజయామి), ఓం ఫాలచంద్రాయ నమః (**స్కంధౌ** పూజయామి), ఓం గజాననాయ నమః (**హస్తౌ** పూజయామి), ఓం వక్రతుండాయ నమః (**వక్త్రం** పూజయామి), ఓం కపిలాయ నమః (**నేత్రే** పూజయామి), ఓం శూర్పకర్ణాయ నమః (**కర్ణౌ** పూజయామి), ఓం హేరంబాయ నమః (**లలాటం** పూజయామి), ఓం స్కందపూర్వజాయ నమః (**శిరః** పూజయామి), ఓం శ్రీమహాగణాధి పతయే నమః (**సర్వాంగాని** పూజయామి) – **నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.**

అథః శ్రీ విఘ్నేశ్వరాష్టోత్తర శతనామావళి

ఓం వినాయకాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం గౌరీపుత్రాయ నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం స్కందాగ్రజాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం పూతాయ నమః
ఓం దక్షాయ నమః
ఓం అధ్యక్షాయ నమః
ఓం ద్విజప్రియాయ నమః 10
ఓం అగ్నిగర్భచ్ఛిదే నమః
ఓం ఇంద్రశ్రీప్రదాయ నమః
ఓం వాణీప్రదాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం సర్వసిద్ధిప్రదాయ నమః
ఓం శర్వతనయాయ నమః
ఓం శర్వరీప్రియాయ నమః
ఓం సర్వాత్మకాయ నమః
ఓం సృష్టికర్త్రే నమః
ఓం దేవాయ నమః 20
ఓం అనేకార్చితాయ నమః
ఓం శివాయ నమః

ఓం శుద్ధాయ నమః
ఓం బుద్ధిప్రియాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం గజాననాయ నమః
ఓం ద్వైమాత్రేయాయ నమః
ఓం మునిస్తుత్యాయ నమః 29
ఓం భక్తవిఘ్నవినాశనాయ నమః
ఓం ఏకదంతాయ నమః
ఓం చతుర్బాహవే నమః
ఓం చతురాయ నమః
ఓం శక్తిసంయుతాయ నమః
ఓం లంబోదరాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం హరయే నమః
ఓం బ్రహ్మవిదే నమః
ఓం ఉత్తమాయ నమః
ఓం కాలాయ నమః 40
ఓం గ్రహపతయే నమః
ఓం కామినే నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం పాశాంకుశధరాయ నమః
ఓం చండాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం అకల్మషాయ నమః
ఓం స్వయంసిద్ధాయ నమః 49
ఓం సిద్ధార్చితపదాంబుజాయ నమః
ఓం బీజపూరఫలాసక్తాయ నమః
ఓం వరదాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం కృతినే నమః
ఓం ద్విజప్రియాయ నమః
ఓం వీతభయాయ నమః
ఓం గదినే నమః
ఓం చక్రిణే నమః
ఓం ఇక్షుచాపధృతే నమః
ఓం శ్రీదాయ నమః 60
ఓం అజాయ నమః

ఓం ఉత్పలకరాయ నమః
ఓం శ్రీపతయే నమః
ఓం స్తుతిహర్షితాయ నమః
ఓం కులాద్రిభేత్రే నమః
ఓం జటిలాయ నమః
ఓం కలికల్మషనాశనాయ నమః
ఓం చంద్రచూడామణయే నమః
ఓం కాంతాయ నమః
ఓం పాపహారిణే నమః 70
ఓం సమాహితాయ నమః
ఓం ఆశ్రిత శ్రీకరాయ నమః
ఓం సౌమ్యాయ నమః
ఓం భక్తవాంఛితదాయకాయ
ఓం శాంతాయ నమః
ఓం కైవల్యసుఖదాయ నమః
ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః
ఓం జ్ఞానినే నమః
ఓం దయాయుతాయ నమః
ఓం దాంతాయ నమః 80
ఓం బ్రహ్మద్వేషవివర్జితాయ నమః

ఓం ప్రమత్తదైత్యభయదాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం విబుధేశ్వరాయ నమః
ఓం రమార్చితాయ నమః
ఓం విధయే నమః
ఓం నాగరాజయజ్ఞోపవీతవతే నమః
ఓం స్థూలకంఠాయ నమః
ఓం స్వయం కర్త్రే నమః
ఓం సామఘోషప్రియాయ నమః
ఓం పరస్మై నమః 91
ఓం స్థూలతుండాయ నమః
ఓం అగ్రణ్యై నమః
ఓం ధీరాయ నమః
ఓం వాగీశాయ నమః
ఓం సిద్ధిదాయకాయ నమః
ఓం దూర్వాబిల్వప్రియాయ నమః
ఓం అవ్యక్తమూర్తయే నమః

ఓం అద్భుతమూర్తిమతే నమః	ఓం మాయినే నమః
ఓం శైలేంద్రతనుజోత్సంగ-ఖేలనోత్సుకమానసాయ నమః	ఓం మూషకవాహనాయ నమః
	ఓం హృష్టాయ నమః
ఓం స్వలావణ్యసుధాసారజిత-మన్మథవిగ్రహాయ నమః	ఓం తుష్టాయ నమః
	ఓం ప్రసన్నాత్మనే నమః
ఓం సమస్తజగదాధారాయ నమః 102	ఓం సర్వసిద్ధిప్రదాయకాయ నమః

/ఇతి శ్రీవిఘ్నేశ్వరాష్టోత్తర శతనామావళి సంపూర్ణం/

(ధూపమ్) దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం। ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **ధూప మాఘ్రాపయామి** – **(దీపం)** సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్। దీపం గృహాణ దేవేశ త్రైలోక్య తిమిరాపహమ్॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః **దీపం దర్శయామి.** - ఓం శ్రీ మహాగణాధిపతయే నమః – ధూపదీపానంతరం **శుద్ధ ఆచమనీయం సమర్పయామి.**

(నైవేద్యం) – సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్। నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥ – ఓం శ్రీ మహా గణాధిపతయే నమః – **నైవేద్యం సమర్పయామి.**

(ఒక పుష్పంతో నైవేద్య పదార్థాల మీద నీరు ప్రోక్షిస్తూ) ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ (అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు

చిలుకరించవలెను) సత్యంత్వర్తేన పరిషించామి (అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను). (రాత్రిపూట ఈ మంత్రము - ఋతం త్వా సత్త్యేన పరిషించామి అని చెప్పవలెను) అమృతమస్తు అమృతో పస్తరణమసి। ఓం శ్రీమహా గణాధిపతయే నమః - **యథాభాగం గుడం నివేదయామి,**

(కుడిచేతితో స్వామికి ఆపోశనము వేసినట్లు భావించి ఆయనకు చూపిస్తూ ఆ నీరు పళ్ళెములో వదలవలెను)

ఓం ప్రాణాయస్వాహా - ఓం అపానాయస్వాహా - ఓం వ్యానాయ స్వాహా - ఓం ఉదానాయస్వాహా - ఓం సమానాయస్వాహా - ఓం బ్రహ్మణే స్వాహా (కుడిచేతితో స్వామికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు - నీళ్ళు విడిచి పెట్టాలి) అమృతాపిధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి. (నీరు స్వామికి చూపి పళ్ళెములో విడువ వలెను) హస్తౌ ప్రక్షాళయామి (చేతులు కడుగుట) - పాదౌ ప్రక్షాళయామి (కాళ్లు కడుగుట) - **శుద్ధాచమనీయం సమర్పయామి**॥ (పళ్లెములో నీళ్ళు విడిచి పెట్టాలి)

(తాంబూలం) పూగీఫలైశ్చ కర్పూరం నాగవల్లీ దళైర్యుతమ్। ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥ ఓం శ్రీ మహాగణాధిపతియే నమః - **తాంబూలం సమర్పయామి**

- **(సువర్ణపుష్పం)** హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః। అనంతపుణ్యఫలదమతః శాంతిం ప్రయచ్ఛ మే॥ ఓం శ్రీ మహా

గణాధిపతయే నమః – **సువర్ణపుష్పం సమర్పయామి.**

(**నీరాజనం**) ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైః స్థితం। నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ॥ సామ్రాజం చ విరాజం చ అభిశ్రీర్యాచనో గృహే। లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ం సృజామసి॥ ఓం శ్రీ మహా గణాధిపతయే నమః – **ఆనందకర్పూర నీరాజనం సమర్పయామి.** – నీరాజనానంతరం **శుద్ధ ఆచమనీయం సమర్పయామి.** –

(**మంత్రపుష్పం**) ధాతా పురస్తాద్య ముదాజహార శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః। తమేవం విద్వా నమృత ఇహ భవతి నాఽన్యః పన్థా అయనాయ విద్యతే॥ గణేశ్వరాయ విద్మహే గౌరీ పుత్రాయ ధీమహి తన్నో విఘ్నః ప్రచోదయాత్। సుముఖ శ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః। వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబ స్కందపూర్వజః॥ షోడశైతాని నామాని

([2]భగవద్భక్తిభావము లేకుండా చేసెడి నిష్కామకర్మ శోభించదు. అట్లే భక్తివినా అపారమైన శాస్త్రజ్ఞానము సంపాదించినను అది రాణించదు. కావున కామ్యకర్మలు భక్తిసంభరితములైనప్పుడే అవి శుభప్రదములు, ముక్తి కారకములు అగును. ఒకవేళ కోరిక లేకుండా (నిష్కామ్య) కర్మలను ఆచరించినను అవి భగవదర్పితములుగా జరిగినప్పుడే లక్ష్యము సిద్ధించును. కనుకనే సంధ్యోపాసనము ఇత్యాది నిత్యకర్మలు చేయునప్పుడు ముందుగా సంకల్పంలో – పరమేశ్వర ముద్దిశ్య, పరమేశ్వర ప్రీత్యర్థం అనియు, ముగించునప్పుడు 'కాయేన వాచా మనసేంద్రియైర్వా ...', అను శ్లోకము విధిగా చెప్పవలయునని చేర్చబడినది. తద్వారా మనం చేసే కర్మలన్నీ మనకు తెలియకుండానే పవిత్రములై, శుభప్రదములగుచున్నవి. లోకకళ్యాణమునకు హేతువులు అగుచున్నవి. ఇదియే మన సనాతన ఋషి సంప్రదాయములో దాగియున్న గొప్పదనము).

యః పఠేచ్ఛృణుయాదపి। విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా। సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే॥ గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన। వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక॥ ఏకదంతైకవదన తథా మూషక వాహన। కుమార గురవే తుభ్యం అర్పయామి సుమాంజలిం॥ ఓం శ్రీమహా గణాధిపతయే నమః **దివ్య సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి॥** –

(ఆత్మప్రదక్షిణం) యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ తాని తాని ప్రణశ్యంన్తి ప్రదక్షిణ పదే పదే. పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాప సంభవః త్రాహి మాం కృపయా దేవ శరణాగత వత్సల. అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప. **ఆత్మ ప్రదక్షిణ నమస్కారమ్ సమర్పయామి॥** –

(ప్రసాద స్వీకరణ) సహస్ర పరమా దేవీ శతమూలా శతాంకురా సర్వగ్ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్ననాశనీ. గణాధిపతిః సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు॥ మమ ఇష్ట కామ్యార్థ ఫలసిద్ధ్యర్థం **గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి॥** (ప్రసాదం–అక్షతలు/ పువ్వు శిరస్సుపై ఉంచుకొనవలెను)) –

(ఉద్వాసన) ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్। తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే

సాధ్యాస్సంతి దేవాః॥ ఓం శ్రీ మహాగణాధిపతిం **యథాస్థానం ప్రవేశయామి॥** శోభనార్థే క్షేమాయ పునః ఆగమనాయ చ, ఉత్తరే శుభకర్మణి అవిఘ్నమస్తు.

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాऽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్। కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణా యేతి సమర్పయామి॥ **ఇతి గణాధిపతి పూజాం కరిష్యే॥**

యం బ్రహ్మ వినాయకాయ నమః॥

(అని చెప్పుకొనవలెను) (ఉదకము తాకవలెను/అక్షతలు నీళ్లు పళ్లెములో వదలవలెను)

- - - × - - -



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)